



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

మంగళవారం 15 జులై 2025 పేజీ 06


## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి

# ప్రత్యేక చర్యలు



### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల 'భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన జి.నాగరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమి వివరాలు రెవెన్యూ రికార్డులలో తప్పుగా నమోదు చేయడం జరిగిందని, సవరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండలం జంగాల్ పేట్ గ్రామానికి చెందిన మరుశెట్టి లక్ష్మయ్య తమకు చెందిన పట్టా భూమిని ఎలాంటి సమాచారం లేకుండా ఇతరులు పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మత్స్యకారులు తమ దరఖాస్తులో మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యత్వం పొంది చెరువులలో నేపలు పట్టే వారు లైసెన్స్ పొంది గోదావరి నదిలో చేపలు పట్టడం వలన తాము నష్టపోతున్నామని, అట్టి లైసెన్స్ ను రద్దు పరిచి తమను అదుకోవాలని కోరారు. మందమర్రి మండలం చిర్రకుంట గ్రామానికి చెందిన దుర్గం ప్రమీల 'నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు, బెల్లంపల్లి మండలం పెద్దనపల్లి గ్రామంలోని 10వ వార్డు మాజీ కౌన్సిలర్ కొక్కెర చంద్రశేఖర్ తమ వార్డులో గతంలో అంగన్వాడీ కేంద్రం ఉండేదని, గ్రామాల విభజన సమయంలో తీసివేశారని, తిరిగి ఏర్పాటు చేయాలని కోరుతూ 'దరఖాస్తు అందజేశారు. ఆదివాసీ నాయకపోడు హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు తమ దరఖాస్తులో అడవికి ఆదావాసీలను మారం చేసే జీ.ఓ నం.49ను రద్దు చేయాలని కోరారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రతినిధులు జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, పోస్టులను భర్తీ చేయాలని, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మందమర్రి మండలం క్యాతనపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎం.పి.టి.సి. గోవు రాజం మండల తహశిల్దార్ కార్యాలయం శిథిలావస్థలో ఉందని, వర్షం పడితే రెవెన్యూ రికార్డులు పాడయ్యే ప్రమాదం ఉందని, ఈ విషయమై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం గోదావరిఖనికి చెందిన ముడుతన పెళ్లి సారయ్య తనకు జిల్లాలోని కన్నెపల్లి మండలం కొత్తపల్లి గ్రామ శివారులో గల భూమి నిషేధిత జాబితాలో చూపుతుందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజావాణి కార్యక్రమంలో 33 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### ప్రజావాణి ఫిర్యాదులపై

## వెంటనే చర్యలు చేపట్టండి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు.



సంబంధిత శాఖల మధ్య సమన్వయం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూభారతి చట్ట అమలును తహసీల్దార్లు నిరంతరం పర్యవేక్షించాలని,దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను ఈ నెలాకరులోగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియ ఇప్పటికే 55 శాతం పూర్తైనట్టు తెలిపారు.మిగిలిన భాగాన్ని తక్షణమే పూర్తి చేసి,నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు.సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో రెండో దశ జ్వర సర్వే 34 శాతం పూర్తైనట్టు పేర్కొన్నారు. (మిగితా2లో)

---

### పభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కొరకు

## సకల సౌకర్యాలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి,జూలై 14, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి స్థాయిలో




సదుపాయాలు కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని కన్నేపల్లి మండలం జనకాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి సంతోష్రవు పాఠశాలకు అందించిన 72 సైకిళ్ళను జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్యతో కలిసి విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహకరించాలనే మంచి ఉద్దేశ్యంతో సంతోష్ రావు తాను చదివిన పాఠశాలలోని విద్యార్థులకు 72 సైకిళ్ళను అందించడం అభినందనీయమని అన్నారు. పాఠశాలకు దూరంగా ఉన్న విద్యార్థినులు 42 మంది, విద్యార్థులు 30 మందికి సైకిళ్ళను అందించడం జరిగిందని, ( మిగితా...2లో )

---

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వరరావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైనూర్ మండలం జంగం గ్రామానికి చెందిన కోవ దాదారావు తన తండ్రి కౌలుకు ఇచ్చిన భూమిని తిరిగి ఇవ్వమంటే బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఈ విషయమే చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణం రవిచంద్ర కాలనీకి చెందిన వోడ్నాల లలిత తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం నజ్రుల్ నగర్ కు చెందిన కవిత మండల్ తమ భూమి ఇతరులు అక్రమంగా కబ్జా చేసినందున తన చర్యలు తీసుకోవాలని కోరుతూ ధరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం



కరంజివాడకు చెందిన కొమురం లక్ష్మీబాయి తనకు జారీ చేసిన ఆర్. ఓ. ఎఫ్. ఆర్. పట్టాలో ఇతరుల ఆధార్ నెంబర్ నమోదు కావడం వల్ల ప్రభుత్వ రాయితీలు రావడం లేదని, సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెజ్జూరు మండలం సోమిని గ్రామానికి చెందిన గిరిజనలు తమకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం గోవిందపూర్ గ్రామానికి చెందిన వైరగడే జుగ్రూబాయి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెజ్జూర్ మండలం మర్దిడి గ్రామానికి చెందిన జుండి ఈశ్వరయ్య గత 30 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన భూమికి పట్టా మంజూరు చేసి పాసు పుస్తకం జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కెరమెరి మండలం దేవుడు పల్లి గ్రామానికి చెందిన జాడి తిరుపతి తన కూతురికి సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల కళాశాల - రెబ్బెనలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గ్రీవెన్స్ సెల్ ప్రారంభించడం జరిగిందని, ఇతర రోజులలో గ్రీవెన్స్ సెల్ లో అర్జీ సమర్పించవచ్చని, నిర్ణీత గడువులోగా దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 15 జులై 2025

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కొరకు సకల సౌకర్యాలు
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి..**

సైకిళ్ళ పంపిణీతో తరగతిలో విద్యార్థుల హాజరు శాతం మరింత పెరుగుతుందని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు విద్యాబోధన, సదుపాయాల కల్పనపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీక్షించడం జరుగుతుందని, మండల విద్యాధికారి తమ పరిధిలోని పాఠశాలలను సందర్శించాలని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలోని 3వ తరగతి విద్యార్థుల పఠనా సామర్థ్యాలపై జరిపిన సర్వేలో గతంలో 45 శాతం ఉంటే ప్రస్తుతం 75 శాతానికి చేరిందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ప్రహారీగోడల నిర్మాణం, మెనూ అమలు, ఆట స్థలం, మూత్రశాలలతో పాటు లేని వాటిని సమకూర్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థులకు చదువుపై ఆసక్తి



కలిగేలా విద్యాబోధన చేయాలని, పఠనా సామర్థ్యాలను పెంపొందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు ఆసక్తికి అనుగుణంగా విద్య బోధించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలకు ప్రభుత్వ సెలవు దినాలలో కూడా విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతులకు హాజరయ్యారని, ఇదే క్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి సారించేలా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. భూములు, ఆస్తులు, వ్యాపారాలు తాతల నుండి వచ్చినా, రాకపోయినా మనం నేర్చుకునే విద్యతో భవిష్యత్తును బంగారుమయం చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, అదనపు గదులు ఇతర అన్ని సదుపాయాలు కల్పించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు చదువులో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే తమ ఉపాధ్యాయులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, చదువుపై ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సమన్వయకర్తలు చౌదరి, సత్యనారాయణ, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టండి
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి..**

అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్ష కిట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, ఎంపీడీవోలు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. మండలాల ప్రత్యేకాధికారులు తమ పరిధిలోని అన్ని శాఖల పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.రాష్ట్రంలోనే మొట్టమొదటగా నిర్మల్ జిల్లా సంరక్షణ గృహాల్లో ఉండే అనాధ పిల్లలకు ప్రత్యేక ఆరోగ్యశ్రీ కార్డులు అందించామని, వీటి ద్వారా వారికి రూ.10 లక్షల వరకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందనున్నట్టు కలెక్టర్ వెల్లడించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రశంసలు పొందిన జిల్లా మహిళా సంఘాలను కలెక్టర్ అభినందించారు.జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం తాండ్రా.జి గ్రామానికి చెందిన రైతు సందుపట్ల రాజేశ్వర్‌కు, మల్బరీ ఆకుల సాగుకు షెడ్ నిర్మాణానికి సిల్క్ సమగ్ర-2 పథకం కింద రూ.4.50 లక్షల వ్యయంతో, తొలి విడతగా రూ.93,775 సబ్సిడీ చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు వినూత్నంగా ఆలోచించి కొత్త పంటల సాగు చేసి, అధిక లాభాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి 131 దరఖాస్తులు

**ఆదిలాబాద్ జులై 14,సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోనిలతో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వివిధ సమస్యల పై సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయా శాఖల కు సంబంధించిన 131 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు.అనంతరం ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పై ఆరా తీసి త్వరగా పరిష్కరించాలని అన్నారు.అలాగే ప్రత్యేక అధికారులు రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్, రోజూ వారి మెనూ, ఉదయం, మధ్యహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ తదితర పర్యవేక్షించాలని, శానిటేషన్, ఆన్ లైన్ చేకింగ్, టీచర్స్ రోజు స్కూల్స్ కి వస్తున్నారా లేదా ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ఎలా జరుగుతుంది, తదితర ఆకస్మిక తనిఖీలు చేయాలనీ, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు తమ తమ శాఖల పనితీరును ఆరా తీయాలని అన్నారు.పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆధ్వర్యం లో డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్సెంజ్ తెలంగాణ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ గ్రీవెన్స్ లో ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### జీవో నెంబర్ 49 ను రద్దు చేయాలి
## తుడుం దెబ్బ మండల నాయకులు
### - తహశీల్దార్ తుకారాం వినతి పత్రాలు

**సిరికొండ,సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ అధ్వర్యంలో జీవో




నెంబర్ 49 ను రద్దు చేయాలని మండల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ తుకారాంకు వినతి పత్రాలు సమర్పించిన తుడుం దెబ్బ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 49 రద్దు చేయాలని జిల్లా అంతట పేసా గ్రామ సభ తీర్మానాలు చేసి తీర్మానాలు ఇవ్వడం జరిగింది. ఎటు వంటి గ్రామ సభ చేయకుండా బాధ్యత 339 గ్రామాల తీర్మానాలు తీసుకున్నామని అందులో ఎటువంటి అభ్యంతరాలు లేవు అని సంతకాలు పెట్టారని జీవోలో పేర్కొన్న విషయలు అవన్నీ కూడా అబద్దాలని, ఏ గ్రామంలో వాళ్లు కూడా సంతకాలు పెట్టలేదని ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అన్యాయంగా వారిని ఆ గ్రామాలన నుండి తరిమేసి అక్కడి ఖనిజ వనరులను దోపిడీ చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు అటవీ శాఖ అధికారులు పూనుకున్నారు అన్నారు. ఆదివాసీ నాయకులు అందరూ ఐక్యమై ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేల ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ జీవో నెంబర్ 49 ను వెంటనే రద్దు చేయాలి లేకుంటే పెద్ద ఎత్తున ర్యాలీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తుడుం దెబ్బ అధ్యక్షుడు కుమరం యాదవ్ రావ్,కుమరం భీం ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు కోట్నక్ పాండు, మాజీ సర్పంచ్ రఘురాం, రీమ్మ సార్మేడి అమృత్ రావ్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు సిడం నాగోరావ్, మహేష్, మహదు, దత్తు, లక్ష్మణ్, వివిధ గ్రామ పటేల్ లు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన
# ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, జూలై 14, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నియోజకవర్గంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సుడిగాలి పర్యటనలో భాగంగా భీమిని, కన్నెపల్లి మండలాల్లో నూతనంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను సోమవారం రోజున ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రారంభించారు. తొలుత



ఎమ్మెల్యే కన్నెపల్లిలో పర్యటించారు కన్నెపల్లి చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మరియు భీమిని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని గుర్తుచేస్తూ, పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మాట్లాడారు. అంతేకాకుండా భీమిని మండల ప్రజల చిరకాల బస్సు సర్వీస్ సేవల కోరిక భీమిని మండల కేంద్రం నుంచి మంచిర్యాల జిల్లా కేంద్రానికి బస్సు సర్వీస్ ను




ఎమ్మెల్యే ప్రారంభించారు. భీమిని మండల ప్రజలు చిరకాలంగా ఎదురుచూస్తున్న రవాణా సదుపాయం బస్సు ప్రారంభంతో అందుబాటులోకి తెచ్చిన ఘనత బెల్లంపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి దక్కిందని ప్రజలు ప్రశంసించారు. భీమిని నుండి మంచిర్యాల జిల్లా కేంద్రానికి బస్సు సర్వీస్ ను ప్రారంభించడం ఎంతగానో సంతోషంగా ఉందనీ ఎమ్మెల్యే తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. బస్సు సర్వీస్‌తో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. భీమిని మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో ఎండోమెంట్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన శివకేశవ ఆలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల గుట్ట క్వారీలో బండ కొట్టడానికి అనుమతించాలని ఎమ్మార్వోకు వినతి

**జన్నారం, జూలై 14, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం మండలం పొనకల్ పంచాయతీ పరిధిలో గల కుక్కల గుట్ట క్వారీలో బండ కొట్టడానికి వడ్డెరుల కు అనుమతి ఇవ్వాలని కోరుతూ సోమవారం ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి కి జన్నారం మండల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. 100 సంవత్సరాల నుంచి క్వారీలో బండలను కొట్టుకొని పొట్ట పోసుకుంటున్నా వడ్డెరలను ఆ ప్రాంతం నుంచి బండ కొట్టుట నిషేధం అని వెళ్లగొడుతున్నారని, ఇది ఎంతవరకు



సమంజసం అని అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రశ్నించారు. వెనక ముందు ఎలాంటి ఆధారం లేని 200 మంది వడ్డెర కుటుంబాలు ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నారని, అలాంటి వారిని బండ కొట్టడాన్ని అడ్డుకోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా వారి స్థితిగతులను ఆలోచించి ఆ క్వారీపై బండ కొట్టడానికి అనుమతించాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని ఎమ్మార్వోకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొనడం జరిగిందని మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీరాముల కొండయ్య, కో కన్వీనర్లు కోడూరు చంద్రయ్య, కడార్ల నరసయ్య, ఆడెపు లక్ష్మీనారాయణ లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో కమిటీ సభ్యులు కాషెట్టి రాజన్న, దాసరి శ్రీనివాస్, గూడ అశోక్, పోతు విజయ, గోపతి జనార్ధన్, వడ్డే రాజు, జక్కుల మహేష్ తదితరులు ఉన్నారు.

## నిరుపేద విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని-కలెక్టర్ కు వినతి పత్రం

**- ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, టిఎజిఎస్**

**కాగజ్నగర్, జూలై 14, సూర్య మేజర్ న్యూస్:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ఎక్కడ సమస్యలు అక్కడే తిష్ట వేసి కూర్చున్నాయి, విద్యార్థులకు యూనిఫార్మ్ పుస్తకాలు, నోటు పుస్తకాలు, ట్రంక్ బాక్సులు, బెంచీలు, బెడ్లు, దుప్పట్లు, చెద్దర్లు, రాక ఇబ్బందులు పడుతున్నారు, వీటితోపాటు త్రాగునీటి సమస్య, మరుగుదొడ్లు, మూత్రశాలలు సరిపడలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ టి.ఎ.జి.ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదు విభాగం నందు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కి సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వసతి గృహాలు ,గురుకుల పాఠశాలలో సర్వేలు నిర్వహించిన సందర్భంలో



సమస్యలు వెలుగులోకి వచ్చాయి ముఖ్యంగా తిర్యాణి మండలం ఎస్టి గురుకుల పాఠశాలలో సమస్యల తో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ముఖ్యంగా నీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది, త్రాగునీరు మరియు కాలకృత్యాలకు నీరు లేక విద్యార్థులు సతమతమవుతున్నారు, అదేవిధంగా మైదానంలో పరిశుభ్రత లేదు పెద్దపెద్ద మొక్కలు తిరిగి బండరాళ్లతో మైదానం ఉంది దానితో ఆడుకోవడానికి వీలుగా పాఠశాల లేదు, అదేవిధంగా గిన్నెదరి ఆశ్రమ పాఠశాలలో డైనింగ్ హాల్ నందు రేకులు లేక వర్షపు నీరు వచ్చి విద్యార్థులు భోజనం చేసే సమయంలో ఇబ్బంది పడుతున్నారు, కార్పొరేట్ విద్యాసంస్థలలో చదువుకునే స్తోమత లేని ఇలాంటి విద్యార్థుల పట్ల కనికరం చూపించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి స్పందించిన కలెక్టర్ త్వరలో గురుకుల పాఠశాలను సందర్శన చేసి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గెడం టీకానంద్ , గొడిసెల కార్తీక్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టీఏజీఎస్ జిల్లా అధ్యక్షులు కొరెంగ మల్లేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ పాల్గొన్నారు.

## ఎన్.హెచ్.ఆర్.సి మంచిర్యాల జిల్లా చైర్మన్‌గా శ్రీపతి రాములు నియామకం

**శ్రీరాంపూర్, జూలై 14, సూర్య మేజర్ న్యూస్:** నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గా నస్పూర్ (శ్రీరాంపూర్) పట్టణానికి చెందిన శ్రీపతి రాములు గౌడ్ ను




నియమించినట్లు స్టేట్ చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీపతి రాములు గౌడ్ మాట్లాడుతూ, సంస్థ నియమ, నిబంధనలు పాటిస్తూ, సంస్థ లక్ష్యాల కోసం పని చేస్తానని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తానని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూస్తానని, ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని, పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని తెలిపారు. శ్రీరాంపూర్ కు చెందిన శ్రీపతి రాములు గౌడ్ కు అత్యుత్తమమైన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా పలువురు అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అభినందనలు తెలిపారు.

## అభయ ఆంజనేయ ఆలయముకు నిధులు మంజూరు చేయించిన ఆడే గజేందర్‌కు -ధన్యవాదాలు తెలిపిన మాదాపూర్ గ్రామస్తులు

**నేరడిగొండ జూలై 14 సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని మాదాపూర్ అభయ ఆంజనేయ ఆలయముకు మొదటి దశలోని 25 లక్షల మంజూరు చేయించిన బోథ్ నియోజకవర్గ



కాంగ్రెస్ పార్టీ ఆడే గజేందర్ కు మాదాపూర్ గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. నిధులు మంజూరు చేసిన దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు మాదాపూర్ గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పెందూర్ బందు, జుగ్నక్ సాబన్న, పెందూరు వెంకట్రావు, సోయం లక్ష్మణ్, వసంతరావు ఏ రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ మోడల్ స్కూల్‌ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయిస్తా

**నేరడిగొండ జూలై 14 సూర్య మేజర్ న్యూస్:** బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ బోథ్ మోడల్ స్కూల్ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయిస్తారని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ అన్నారు. మోడల్ స్కూల్ లో ఆడే గజేందర్ పర్యటించి స్కూల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ అనురాధ పలు సమస్యలను ఆడే గజేందర్ కు తెలియజేశారు. ముఖ్యంగా పాఠశాలలో విద్యార్థులు ఎక్కువ



ఉండటం వలన క్లాస్ రూములు సరిపోవటం లేవని అలాగే బిల్డింగ్ పై క్లాస్ రూమ్ లో నిర్మాణం చేపట్టాలని, పిల్లలకు తాగటానికి వాటర్ ప్యూరిఫికేషన్ మిషన్ చెడిపోయిందని కొత్త వాటర్ ప్యూరిఫికేషన్ అందించాలని తెలియజేశారు. పాఠశాల భవనంకు అక్కడక్కడ మరమ్మతులు చేయాలని పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆడే గజేందర్ కు అందజేశారు. దీనిపై ఆడే రాజేంద్ర సానుకూలంగా స్పందించారు. త్వరలోనే మీ సమస్యలను అతి త్వరలోనే తీరుస్తానని, పాఠశాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఆడే గజేందర్ కు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ షాకీర్, గౌస్ అలీ, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఓటరు జాబితా లో తప్పులు లేకుండా చూడాలి

**కుబీర్, జూలై 14, సూర్య మేజర్ న్యూస్** ఓటరు జాబితాను తప్పులు లేకుండా పారదర్శకంగా రూపొందించాలని కుబీర్ తహసిల్దార్ బి.శివరాజ్ అన్నారు. కుబీర్ రైతు




వేదికలో సోమవారం బి ఎల్ ఓ సూపర్ వైజర్‌లకు విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ అర్హులైన యువతీ, యువకుల వివరాలు సేకరిస్తూ ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. జాబితాలో కొట్టివేతలు, పొరపాట్లు లేకుండా పారదర్శకంగా తయారు చేయాలని పేర్కొన్నారు. డీ.టీ వి. గంగాధర్, మాస్టర్ ట్రైనీ జి. రాజేశ్వర్, ఆర్.ఐ లు నరేష్, బి. గంగాధర్, అత్తారొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## భీమినిలో పర్యటించిన ఎమ్మెల్యే

**భీమిని, జూలై14, సూర్య మేజర్ న్యూస్:**




భీమిని మండలంలో సోమవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండలంలోని వన మహోత్సవం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమాల్లో పా ల్గొన్నారు, ఇంకా మండల కేంద్రం నుంచి మంచిర్యాల జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యాన్ని ఈ సందర్భంగా ప్రారంభించారు, అలాగే దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట గ్రామంలో నిర్మించిన శివ కేశవ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ..ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం ఎన్నో కార్యక్ర మాలు చే పడుతున్నట్లు వెళ్ళడించారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు ..ఎస్ రవీందర్‌రావు, నర్సింగ్ రావు, జగ్గయ్యపేట శివకేశవ ఆలయ కమిటీ నిర్వాహకుడు ఓంప్రకాష్ గుప్తా, ఎంపిడిఓ గంగామోహన్, పాల్గొనగా.. ఎసిపి రవికుమార్, ఎస్ఐ విజయ్ కుమార్ ఎమ్మెల్యే పర్యటనపై పర్యవేక్షణ జరిపారు.

## కేజీబీవీ హాస్టల్ భవనం నుంచి దూకిన విద్యార్థిని

**నస్పూర్, జూలై 14,, సూర్య మేజర్ న్యూస్:** నస్పూర్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని, సోమవారం హాస్టల్ భవనం పైనుంచి దూకింది. విద్యార్థిని తీవ్ర గాయాలు కావడంతో, సిబ్బంది ఆస్పత్రిలో చేర్పించారు. తల్లిదండ్రులు ఆదివారం విద్యార్థిని పాఠశాలలో వదిలి వెళ్ళగా, హాస్టల్లో ఉండేందుకు విముఖత చూపిన విద్యార్థిని తీవ్ర మనస్థాపానికి చెంది సోమవారం హాస్టల్ భవనం పై నుండి కిందకి దూకడంతో గాయాలైనాయి. ప్రస్తుతం విద్యార్థినికి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

## సూచిక బోర్డులు లేక భక్తులకు ఇబ్బందులు

**సారంగాపూర్,జూలై 12, సూర్య మేజర్ న్యూస్** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన ప్రముఖ దేవాలయం అడెల్లి మహా పోచమ్మ ఆలయం. నిత్యం అమ్మవారిని వేల సంఖ్యలో





భక్తులు దర్శించుకుంటారు. ముధోల్ నియోజకవర్గం నుండి మహారాష్ట్ర నుండి వచ్చే భక్తులకు అమ్మవారి ఆలయానికి వెళ్లేందుకు సరైన సూచిక బోర్డులు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అటువైపు నుంచి భక్తులు సిర్గాపూర్,కాల్వా,బీరవెల్లి,వంజర్, మలక్ చించోలి, సారంగాపూర్, మీదుగా రావాల్సి ఉంటుంది. అయితే ఆయా గ్రామాల వద్ద సరైన సూచిక బోర్డులు లేకపోవడంతో భక్తులు గందరగోళానికి లోనవుతున్నారు. ప్రధాన కూడళ్ల వద్ద అమ్మవారి ఆలయానికి దారి నీ చూపే సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తే, భక్తులకు ఇబ్బందులు దూరమవుతాయి. సిర్గాపూర్, బీరవెల్లి, మలక్ చించోలి, కౌట్ల (బి) ఎక్స్‌రోడ్, సారంగాపూర్, వైకుంఠాపూర్, గ్రామాల వద్ద సూచిక బోర్డులను ఆర్ అండ్ బి అధికారులు, ఆలయ అధికారులు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ సభ్యులతో డీసీపీ సమావేశం

**మంచిర్యాల టౌన్, జూలై 14, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఆపరేషన్ ముస్కాన్ సభ్యులతో డి.సి.పి కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ ఇప్పటివరకు మంచిర్యాల డివిజన్ పరిధిలో 8 మంది, జైపూర్ డివిజన్‌లో 11 మంది, బెల్లంపల్లి డివిజన్‌లో 16 మంది బాల బాలికలను బాలకార్మిక వ్యవస్థ నుండి రక్షించి వారి తల్లితండ్రులకు



కౌన్సిలింగ్‌ద్వారా అప్పగించామని తెలిపారు. నిభందనలకు విరుద్దంగా పిల్లలను పనిలో నియమించుకున్నందుకు గాను మంచిర్యాల డివిజన్‌లో 1, బెల్లంపల్లి డివిజన్‌లో 2 కేసులు నమోదు చేశామన్నారు. ఈ నెల మొత్తం ఆపరేషన్ ముస్కాన్ సభ్యులు పట్టణాలలో సంచరిస్తూ తనిఖీలు చేపడుతూ ఉంటారని అన్నారు. వాణిజ్య సముదాయాలలో, ఇటుక బట్టిలలో, హోటళ్ళలో, బట్టల షాపులలో, మెకానిక్ షాపులలో ఎవరు కూడా చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవద్దని అన్నారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినచొ వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోబడుతాయాని హెచ్చరించారు. ప్రజల దృష్టికి ఎక్కడైనా, ఎవరైనా చిన్నపిల్లలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే ముస్కాన్ సభ్యులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సమావేశం లో మంచిర్యాల ఏసీపీ రత్నాపురం ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ముస్కాన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాలుగోన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో మార్గదర్శకాల ప్రకారం విధులు నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**



స్థానిక సంస్థల ఎన్నికలలో అధికారులు మార్గదర్శకాలు ప్రకారం విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మండల పంచాయతీ అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల మార్గదర్శకాలు, నిబంధనలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై జిల్లా పంచాయతీ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి తప్పులకు తావు లేకుండా విధులు నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, పోలింగ్ నిర్వహణకు అధికారులు, సిబ్బంది నియామకం కొరకు జాబితా రూపొందించాలని, ఎన్నికల మార్గదర్శకాలను పూర్తిగా తెలుసుకోవాలని తెలిపారు. ఎన్నికలు నిర్వహించే సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్యం పై సమీక్షలు నిర్వహించాలని, వర్షాకాలంలో దోమల వృద్ధిని నియంత్రించేందుకు దోమల మందు, ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. భారీ వర్షాలు కారణంగా వాగులు పొంగిన సమయంలో అటువైపుగా ప్రజలు వెళ్లకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని, టామ్ టామ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వరదల సమయంలో నిరాశ్రయాలకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసిన కల్పించాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి లక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న బహుళార్థక ప్రయోజన కేంద్రం ప్రారంభం

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**వాంకిడి,జులై 14, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని వాంకిడి మండలం లింబుగూడలో ఏర్పాటు చేసిన బహుళార్థక ప్రయోజన కేంద్రాన్ని కేంద్ర సహాయ మంత్రి హర్ష మల్హోత్ర చేతులమీదుగా ప్రారంభించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. సోమవారం కేంద్ర సహాయ



మంత్రి పర్యటనలో భాగంగా లింబుగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన బహుళార్థక ప్రయోజన కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్ మన్ పథకం కింద మంజూరైన బహుళార్థక ప్రయోజన కేంద్రాన్ని ప్రజల అవసరాలకు వినియోగించడం జరుగుతుందని, కేంద్ర సహాయ మంత్రి పర్యటనలో భాగంగా ఈ నెల 16వ తేదీన ప్రారంభించనున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన వివరాలను అధికారులతో సమీక్షించారు. ప్రధాన మంత్రి జన్ మన్ పథకం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, అత్యంత వెనుకబడిన గిరిజన సమూహాల సంక్షేమానికి ఈ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కేంద్రం చుట్టుపక్కల గిరిజన గ్రామాలకు విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి వివిధ సేవలను అందించేందుకు ఒక వేదికగా ఉపయోగపడనుందని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు అందుకున్న కాసిపేట హెడ్ ఓవర్ మెన్ కు అభినందన సభ

**మందమర్రి, జులై 14, సూర్య మేజర్ న్యూస్.**

తెలుగు సంస్కృతి సాహితి సేవా సంస్థ, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ నేతృత్వంలో సామాజిక రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను తెలుగు సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్ జాతీయ



పురస్కారం అందుకున్న కాసిపేట-1 గని ఓవర్ మెన్ నెల్లి సదయ్య ను సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం వరంగల్ పట్టణంలోని రామయ్య ఫంక్షన్ హాల్ లో తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ నేతృత్వంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో పట్టణానికి చెందిన అవార్డు గ్రహీత హెడ్ ఓవర్ మెన్ నెల్లి సదయ్య ను కాసిపేట-1 గని క్యాంటీన్లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మందమర్రి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆయనకు పూల మాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి ఏఐసిడబ్ల్యుఎఫ్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్ లు పాల్గొని నెల్లి సదయ్య ను ఉద్దేశించి మాట్లాడుతూ సేవ రంగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరచి ప్రతిభావంతులకు అందించే అవార్డుల ప్రదానం జాబితాలో మందమర్రి పట్టణానికి చెందిన వ్యక్తి ఉండటం గర్వకారణం అని అన్నారు. సామాజిక సేవ కార్యక్రమాలలో తన వంతు కృషిగా తనకు తోచిన సహాయం చేయాలనే భావన, కష్టం వచ్చిన వారిని ఆదుకునే మనస్తత్వం ఉన్నటువంటి వ్యక్తికి ఈ సన్మానం చాలా చిన్నదిగా భావించవచ్చని, కరోనా సమయంలో తన వంతుగా ఎంతో మందికి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. అలాగే ఎస్ ఎల్ బి సి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ లో మృతి చెందినటువంటి కార్మికులను కాపాడేందుకు నెల రోజులపాటు రెస్క్యూలో తన సేవను అందించనటువంటి వ్యక్తి అని, ఎప్పుడు కార్మికులకు అండగా ఉంటూ కార్మిక సమస్యల గురించి ఆలోచిస్తూ పనిలోనూ తోటి కార్మికులకు రక్షణ విషయంలో అనేక సూచనలు, సలహాలు ఇస్తుంటారని తెలిపారు. రాబోవు రోజుల్లో ఆయన ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిరంతరంగా జరగాలని ఎప్పుడు ఆరోగ్యంగా ఉంటూ మీ శక్తి మేరకు సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిట్ కార్యదర్శి నాగవెల్లి, శ్రీధర్, ప్రశాంత్, రమేష్, అలవాల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్థంభం పై నుండి పడి యువకుడి మృతి

**బేల, జులై 14, సూర్య మేజర్ న్యూస్ :**

బేల మండలము లోని సిర్సన్న గ్రామంలో విద్యుత్ స్థంభం పై నుంచి పడిలస్మన్న (42)మృతి చెందారు. సోమవారం సిర్సన్న గ్రామానికి చెందిన గోదురు లస్మన్న గ్రామంలో విద్యుత్ దీపాలు పెడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు స్తంభంపైనుంచిపడిఅక్కడికక్కడేమృతి చెందారు. మృతుడికి భార్య ,కుమారుడు,కూతురుఉన్నారు. స్థానికుల కళ్ళముందే లస్మన్న మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గా గొడిశెల క్రాంతి

**కాసిపేట, జులై 13, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల స్థాయి సమావేశాన్ని మండల ఇంఛార్జ్ జిలకర శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్ నాయకులు దాసరి శంకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ కార్యచరణపై చర్చించారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని ప్రకటించారు. కాసిపేట మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ గా గొడిశెల క్రాంతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో కన్వీనర్ గా కాంపెల్లి వెంకటేశ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్, కో కన్వీనర్ కు నియామక పత్రాలను అందించారు. అనంతరం కన్వీనర్, కో కన్వీనర్లను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేస్తానని నూతన కన్వీనర్ గొడిశెల క్రాంతి తెలిపారు. ముందుగా సమావేశానికి ముఖ్య అతిథిలుగా హాజరైన మండల ఇంఛార్జ్ జిలకర శంకర్, సీనియర్ నేత లంక లక్ష్మణ్ లను శాలువాలతో సత్కరించారు. మండల ఇంఛార్జ్ జిలకర శంకర్, సీనియర్ నాయకులు లంక లక్ష్మణ్, దాసరి రాజయ్య, గొడిశెల బాపులు వేర్వేరుగా మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా వర్గీకరణను సాధించుకున్నామన్నారు. జాతి అభివృద్ధి కోసం, హక్కుల కోసం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు. అనంతరం ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా చొప్పదండి కిషన్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లంక లక్ష్మణ్, దాసరి రాజయ్య, గొడిశెల బాపు, దాసరి శంకర్, గొడిశెల బాలయ్య, గొడిశెల బుగ్గ రాజు, సురేందర్, అజయ్, కుమార్, చొప్పదండి కిషన్, గసిగంటి మల్లేశ్, కళ్యాణ్, దాసరి సరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సిరికొండ, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రానికి చెందిన ఎగిడి నడిపి మల్లేష్ గత వారం రోజులు క్రితం గుండె పోటుతో మరణించిన విషయం తెలుసుకున్న సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ఎగిడి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటన్న, రోవీదాష్, సూర్యకాంతం, మాజీ ఎంపిటిసిలు సూర్యకాంతం, రంజాన్, పర్వీన్ లతీఫ్, వివిధ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉపాద్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**వాంకిడి జూలై 14,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి కేజీబివీ, యుఆర్ఎస్ ఉపాద్యాయులు. ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబివీ, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు పరిచి ఉపాద్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేజీబివీ, యుఆర్ఎస్ ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, ఆప్షనల్. రెండవ శనివారం సెలవులు వర్తింపజేయాలని అన్నారు. సాధారణ సెలవులు 20 కి పెంచుతూ ఇచ్చిన జీవోను అమలు చేయాలని, సమ్మెలో పాల్గొన్న 28 రోజుల జీతాలు వెంటనే విడుదల చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనంలో భాగంగా వేతనాలు పెంచాలని, అధికారుల వేధింపులు ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి దుర్గయ్య, మండల అధ్యక్షుడు బండె హరీష్, ప్రదాన కార్యదర్శి సాయి కుమార్, కోశాధికారి రాజలింగు, తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 49 తక్షణమే రద్దు చేయాలి

**కెరమెరి ,సూర్య మేజన్ న్యూస్ :** మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు మోహామ్మద్ సుజాయిత్ ఖాన్ డిమాండ్ ప్రజాభిషానికి వ్యతిరేకంగా ఉన్న జీవో నెంబర్ 49 తక్షణమే రద్దు చేయాలని మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు మహమ్మద్ సుజాయిత్ ఖాన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 49 జీవో రద్దు కోసం కేరమేరి మండలంలో సోమవారం రోజున పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివాసుల జీవితాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుతున్న చెలగాటం మానుకోవాలన్నారు పులుల సంరక్షణ పేరుతో కొమరం భీం జిల్లాలో ఆదివాసులను అడవి నుంచి గెంటివేసి అడవిలను కార్పోరేట్ కంపెనీలకు కట్టపట్టేందుకు ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నయని అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 మే 30న తడోబా అందరి రిజర్వు ఫారెస్ట్ ను కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో కలుపుతూ కొమరం భీం కాగజ్నగర్, అసిఫాబాద్ పరిధిలో 334 గ్రామాలను పేరుకొంటూ తీసుకువచ్చిన ఆ నెంబర్ 49 వెంటనే రద్దు చేయాలని తెలిపారు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రాంతం భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్లో ఉందని అన్నారు అసిఫాబాద్ జిల్లాలో గ్రామసభ పెస లాంటి గిరిజన చట్టాలను అమలు పరచకుండా ఈ గ్రామాలలో ఎలాంటి సభలు నిర్వహించకుండా ప్రజాభిప్రాయాలు తీసుకోకుండా జీవో నం.49 తీసుకురావడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కోవా విజయ్, బిజెపి మండల అధ్యక్షులు చెడమకి తుకారం,పెస కోఆర్డినేటర్ భరత్ భూషణ్, ఆదివాసి నాయకులు బొజ్జి రావు, గ్రామ పటేలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ముంపు బాధితులకు పరిహారం చెల్లించే వరకు బీజేపీ పోరాటం ఆగదు

-రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల టౌన్, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా హాజీపూర్, లక్షట్టిపెట్ మండలాల్లో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ముంపు బాధితులకు పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించే వరకు బీజేపీ పోరాటం ఆగదు అని బీజేపీ నాయకులు అన్నారు. ముంపు బాధితులకు పెండింగ్ లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి,బీజేపీ నాయకులు హాజీపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ముంపు ప్రాంత బాధిత ప్రజలతో కలిసి పాదయాత్రగా రాపల్లి ఆర్ ఆర్ కాలనీలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి, కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎల్లంపల్లి బాధితులకు పెండింగ్ లో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయాలని బాధితులకు న్యాయం చేయాలని తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా




బీజేపీ నాయకులు రఘునాథ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా దివాకర్ రావు ఎమ్మెల్యేగా ఉండి ప్రజలు బకాయిలు ఇప్పించడంలో పూర్తిగా విఫలం అయ్యారు అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన 100 రోజుల్లో నష్ట పరిహారం ఇప్పిస్తా అని వాగ్దానం చేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు 18 నెలలు గడిచిన ఇప్పటి వరకు బాధితులకు న్యాయం చేయలేదని అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ముంపు బాధితులకు పరిహారం చెల్లించే వరకు బీజేపీ పోరాటం ఆగదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గడ్డం స్వామిరెడ్డి, గాజుల ముఖేష్‌గౌడ్, ఎనగందుల కృష్ణమూర్తి, బియ్యాల సతీష్ రావు, అమిరిశెట్టి రాజ్ కుమార్, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, బందెల రవి గౌడ్, వీరమల్ల హరి గోపాల్, పట్టి వెంకట కృష్ణ, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, రమేష్ జైన్, మడిపల్లి సత్యం, కొట్టె ప్రశాంత్, చౌతకరి రాకేష్, రాయెల్లి మల్లేష్, అంకం శ్రీనివాస్, హనుమాండ్ల శ్రీనివాస్, రాజనర్సు, చిందం శ్రీనివాస్, బొడ్డు తిరుపతి తతిదరులు పాల్గొన్నారు.

## సినారె పురస్కారానికి డాక్టర్ దామెర రాములు ఎంపిక



**నిర్మల్ జులై 14, సూర్య మేజర్ న్యూస్** మహాకవి సినారె జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం ప్రకటించిన పురస్కారాలకు నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యులు, కవి డాక్టర్ దామెర రాములు ఎంపికయ్యారు. ఈ నెల 27న భువనగిరిలో నిర్వహించనున్న కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి మహాకవి సినారె సాహితి పురస్కారానికి ఉమ్మడి జిల్లాల వారీగా కవులు, రచయితలను ఎంపిక చేసారని పేర్కొన్నారు. ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి తనకు స్థానం లభించిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన పలువురు కవులు, రచయితలు, కళాకారులు తదితరులు ఆయనను అభినందించారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై మంత్రులకు వినతి

**మంచిర్యాల టౌన్,జులై 14,సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఐటీ,శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,ఎక్సైజ్



శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి,పుష్పగుచ్చం ఇచ్చి సన్మానం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలపై వివరించారు.ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చి నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,టీఎన్జీవో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్,రాంకుమార్ , నరేందర్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,లక్షటిపేట యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు క్రాంతి కుమార్ కు జాతీయ మహానంది పురస్కారం

**మందమర్రి, జులై 14, సూర్య మేజర్ న్యూస్** తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ నేతృత్వంలో విశిష్ట సేవలు అందించే ప్రతిభావంతులకు అవార్డుల ప్రదానం జాబితాలో ఉత్తమ జర్నలిస్టుల విభాగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరచిన మందమర్రి పట్టణానికి చెందిన జాడ క్రాంతి కుమార్ (టైమ్స్ అఫ్ వార్త) కు జాతీయ మహానంది అవార్డు - 2025 ను అందుకున్నారు. అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్



ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని రామయ్య ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఆద్యంతం వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో మంచిర్యాల జిల్లాకు చెందిన జర్నలిస్ట్ జాడ క్రాంతి కుమార్ (టైమ్స్ ఆఫ్ వార్త) దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందగా ఆయనకు అవార్డు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై, వివిధ రంగాలకు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వివిధ రాష్ట్రాలకు చెందిన వారిని వివిధ పురస్కారాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. క్రాంతి కుమార్ జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు జర్నలిస్టులు, స్నేహితులు, స్థానిక ప్రజలు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన జాడ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు అవగతం అయ్యేలా, నిజాలను వెలికి తీసేందుకు, న్యాయంగా సమాచారం ప్రజలకు అదేవిధంగా ప్రభుత్వానికి అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ అవార్డుతో జిల్లా జర్నలిస్టులకు దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు లభించినట్లు పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ మాచవరం గౌరీశంకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బట్టు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఖయ్యూం కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:** ఉట్నూర్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం నిత్యం పాటు పడిన కట్టర్ కాంగ్రెస్ వాది దివంగత కాంగ్రెస్ పార్టీ ఉట్నూర్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం అని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అబ్దుల్ ఖయ్యూం సంస్మరణ సభ నిర్వహించారు.ముందుగా ఆయన మృతిని చింతిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల మౌనం పాటించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో



ఎమ్మెల్యే మాట్లాడుతూ. 30ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీనే నమ్మి పార్టీ బలోపేతం కోసం చివరి శ్వాస వరకు కృషి చేసిన నేత అబ్దుల్ ఖయ్యూం అని తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం తన సర్వస్వాన్ని పార్టీకి అంకితం చేశారని, వారు లేని లోటు తీర్చలేనిదన్నారు. కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని సమాజ హితం కోసం పాటు పడిన వ్యక్తి అని అన్నారు. ప్రభుత్వ పరంగా వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. ఏ సహాయ సహకారాలు కావాలన్నా తన ఇంటి తలుపులు ఎల్లప్పుడూ తెరచి ఉంటాయన్నారు. ఎమ్మెల్యే తనవంతుగా 1లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అబ్దుల్ ఖయ్యూం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టండి-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జులై 14, సూర్య మేజర్ న్యూస్** ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ భారతి చట్ట అమలును తహసీల్దార్లు నిరంతరం పర్యవేక్షించాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను ఈ నెలాకరులోగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియ ఇప్పటికే 55 శాతం పూర్తైనట్టు తెలిపారు. మిగిలిన భాగాన్ని తక్షణమే పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో రెండో దశ జ్వర సర్వే 34 శాతం



పూర్తైనట్టు పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్ష కిట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, ఎంపీడీవోలు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. మండలాల ప్రత్యేకాధికారులు తమ పరిధిలోని అన్ని శాఖల పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటగా నిర్మల్ జిల్లా సంరక్షణ గృహాల్లో ఉండే అనాథ పిల్లలకు ప్రత్యేక ఆరోగ్యశ్రీ కార్డులు అందించామని, వీటి ద్వారా వారికి రూ.10 లక్షల వరకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందనున్నట్టు కలెక్టర్ వెల్లడించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రశంసలు పొందిన జిల్లా మహిళా సంఘాలను కలెక్టర్ అభినందించారు. జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం తాండ్రా.జి గ్రామానికి చెందిన రైతు సందుపట్ల రాజేశ్వర్‌కు, మల్బరీ ఆకుల సాగుకు షెడ్ నిర్మాణానికి సిల్క్ సమగ్ర-2 పథకం కింద రూ.4.50 లక్షల వ్యయంతో, తొలి విడతగా రూ.93,775 సబ్సిడీ చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు వినూత్నంగా ఆలోచించి కొత్త పంటల సాగు చేసి, అధిక లాభాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ బస్సు బోల్తా తప్పిన పెను ప్రమాదం

**గుడిహత్నూర్: జూన్ 28 మేజర్ సూర్య న్యూస్:** ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం 44 వ జాతీయ రహదారి పై మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ప్రైవేట్ బస్సు ఆదుపుతప్పి బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు గాయపడినట్లు పిఎస్ఐ మధు కృష్ణ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి మహారాష్ట్రలోని అమరావతికి 29 మంది ప్రయాణికులు ఇద్దరు డ్రైవర్లు ఒకరు క్లీనర్ మొత్తం 32 మందితో బయలుదేరిన ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు ఆదివారం ఉదయం 4:30 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో జాతీయ రహదారి పై నుండి సర్వీస్ రోడ్డుపై అదుపు తప్పి పడి అందులో ప్రయాణిస్తున్నా ఐదుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా మిగతావారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే పిఎస్ఐ. మధు కృష్ణ పోలీసులతో కలిసి వెంటనే ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ లోని రిమ్స్ కు తరలించారు. ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ మరొక బస్సును ఓవర్టేక్ చేసే క్రమంలో ఈ ఘటన సంభవించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com



## నిర్మల్ పోలీస్... మీ పోలీస్
## అత్యవసర సేవల వేగవంతానికి కొత్త పుంతలు

### -జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు డయల్ 100 వాహనాలకు నూతన జీపీఎస్ పరికరాల అమరిక. -జీపీఎస్ అమరికతో మరింత సమర్థవంతంగా మారనున్న డయల్ 100 సేవలు.

**నిర్మల్ జులై 14, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా పోలీసింగ్‌లో పారదర్శకతను పెంపొందించడమే లక్ష్యంగా, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలో నడుస్తున్న మొత్తం 100 డయల్ వాహనాలకు నూతన జీపీఎస్ పరికరాలను అమర్చారు. ఈ ఆధునిక టెక్నాలజీ సాయంతో, అత్యవసర



పరిస్థితులలో ఘటనాస్థలానికి పోలీసులు వేగంగా చేరుకోగలుగుతారు. వాహనాల గమ్యం, చలనం, స్థితి వంటి సమాచారం రియల్ టైమ్‌లో జిల్లా కంట్రోల్ రూమ్‌కు అందుబాటులోకి వస్తుంది. ఇది రెస్పాన్స్ టైమ్‌ను గణనీయంగా తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ చర్య ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించేందుకు దోహదపడుతుంది. పోలీస్ వ్యవస్థను మరింత ప్రజానుకూలంగా, ఆధునికంగా తీర్చిదిద్దే దిశగా ఇది ఒక కీలకమైన అడుగు అని జిల్లా పోలీస్ అధికారులు తెలిపారు.

## జాతీయ అవార్డు అందుకున్న కాసిపేట హెడ్ ఓవర్ మెన్‌కు అభినందన సభ

**మందమర్రి, జులై 14, సూర్య మేజర్ న్యూస్.**

తెలుగు సంస్కృతి సాహితీ సేవా సంస్థ, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ నేతృత్వంలో సామాజిక రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను తెలుగు సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్ జాతీయ పురస్కారం అందుకున్న కాసిపేట-1 గని ఓవర్ మెన్ నెల్లి సదయ్య ను సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం వరంగల్ పట్టణంలోని రామయ్య ఫంక్షన్ హాల్ లో తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ నేతృత్వంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో పట్టణానికి చెందిన అవార్డు గ్రహీత హెడ్ ఓవర్ మెన్ నెల్లి సదయ్య ను కాసిపేట-1 గని క్యాంటీన్లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మందమర్రి బ్రాంచ్ ఆధ్వర్యంలో



ఆయనకు పూల మాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి ఏఐసిడబ్ల్యుఎఫ్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్ లు పాల్గొని నెల్లి సదయ్య ను ఉద్దేశించి మాట్లాడుతూ సేవ రంగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరచి ప్రతిభావంతులకు అందించే అవార్డుల ప్రదానం జాబితాలో మందమర్రి పట్టణానికి చెందిన వ్యక్తి ఉండటం గర్వకారణం అని అన్నారు. సామాజిక సేవ కార్యక్రమాలలో తన వంతు కృషిగా తనకు తోచిన సహాయం చేయాలనే భావన, కష్టం వచ్చిన వారిని ఆదుకునే మనస్తత్వం ఉన్నటువంటి వ్యక్తికి ఈ సన్మానం చాలా చిన్నదిగా భావించవచ్చని, కరోనా సమయంలో తన వంతుగా ఎంతో మందికి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. అలాగే ఎస్ ఎల్ బి సి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ లో మృతి చెందినటువంటి కార్మికులను కాపాడేందుకు నెల రోజులపాటు రెస్క్యూలో తన సేవను అందించనటువంటి వ్యక్తి అని, ఎప్పుడు కార్మికులకు అండగా ఉంటూ కార్మిక సమస్యల గురించి ఆలోచిస్తూ పనిలోనూ తోటి కార్మికులకు రక్షణ విషయంలో అనేక సూచనలు, సలహాలు ఇస్తుంటారని తెలిపారు. రాబోవు రోజుల్లో ఆయన ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిరంతరంగా జరగాలని ఎప్పుడు ఆరోగ్యంగా ఉంటూ మీ శక్తి మేరకు సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిట్ కార్యదర్శి నాగవెల్లి, శ్రీధర్, ప్రశాంత్, రమేష్, అలవాల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో వీసీ ముఖాముఖి ఫెయిల్యూర్ అనేది సక్సెస్‌కు అడ్డంకి కాదు

### -వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్

**నిర్మల్ ప్రతినిధి జులై 14, సూర్య మేజర్ న్యూస్**

ఆర్జీయూకేటీ బాసరలో వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ విద్యార్థులతో వీసీ ముఖాముఖి కార్యక్రమంలో ఓయస్డి ప్రొఫెసర్ మురళీ దర్శన్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సుదీర్ఘంగా సంభాషిస్తూ, అభ్యాసం, ఆత్మవిశ్వాసం, సాహసం, దృక్పథం వంటి కీలక అంశాలపై ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ ప్రసంగంలో ముఖ్యంగా "కంఫర్ట్ జోన్, ఫియర్ జోన్, లెర్నింగ్ జోన్, గ్రోత్ జోన్" అనే జీవన దశలను వివరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆర్జీయూకేటీ ఒక 'లెర్నింగ్ జోన్', విద్యార్థుల అభ్యాసానికి, అభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ దశలో విద్యార్థులుగా నేర్చుకునే తీరు భవిష్యత్ విజయానికి బీజాలు వేస్తుందని వివరించారు. అపజయాలకు భయపడకుండా స్వీకరించాలి, వాటినే మార్గదర్శకంగా తీసుకుని ముందుకు సాగాలి. "ఫెయిల్యూర్ అనేది సక్సెస్‌కు అడ్డంకి కాదు, అది ఒక భాగమని పేర్కొన్నారు. విజయం సాధించాలంటే నిరంతర కృషి, స్థిరత్వం,








ఆత్మవిశ్వాసం ముఖ్యమని వివరించారు. సగటు విద్యార్థులు కూడా అసాధారణ విజయాలు సాధించగలరని, ముఖ్యంగా ధైర్యంతో, దృఢ సంకల్పంతో ఎదగగలరని చెప్పారు. పర్సెప్షన్ (దృక్కోణం) మారితే, ఆచరణ మారుతుంది. విజయం మీద విశ్వాసం కలిగి ఉండాలని, "నేను చేయగలను" అనే భావన కలిగి ఉండాలి అని తెలిపారు. వీసీ తన స్వీయ విజయ ప్రయాణాన్ని, ఎదురైన సవాళ్లను, వాటిని అధిగమించిన విధానాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ఈ అనుభవాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. "నిజమైన విజయం బయట నుంచి రాదు%ొ% అది మన లోపల నుంచే మొదలవుతుంది" అని విద్యార్థుల మనస్సుల్లో నిలిచిపోయేలా ప్రసంగాన్ని ముగించారు. చివర్లో విద్యార్థుల అవగాహన కొరకు ఎగ్జామ్, అకాడమిక్ విభాగంలలో నియమ నిబంధనలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మురళీధర్శన్, అసోసియేట్ డీన్లు డాక్టర్ విట్టల్, డాక్టర్ నాగరాజు, వివిధ విభాగాల విభాగాధిపతులు, పరీక్షా విభాగ అధికారి, అన్ని విభాగాల అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమం విద్యార్థులలో కొత్త ఆత్మవిశ్వాసాన్ని, జీవితంపై కొత్త దృక్కోణాన్ని కలిగించిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## అంబకంటి గ్రామంలో కుక్క,ఎలుక కాటుకు ప్రకృతి వైద్యం-పరిశీలించిన సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధి డాక్టర్ సాప పండరి

**కుంటాల,జూలై 14,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండలం అంబకంటి గ్రామంలో ప్రతి ఆదివారం రోజున గ్రామంలో కుక్క కాటుకు,ఎలుక కాటుకు పసరు వైద్యం తో వైద్యం చేసే కారిగాం గంగన్నను సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సమాచార హక్కు చట్టం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి కలిసి వివరాలు తెలుపమని కోరగా,ఇట్టి వైద్యము మా గ్రామంలో వందల సంవత్సరాల నుండి పూర్వీకుల నుండి వస్తుందని, పూర్తిగా ఉచితంగా వైద్యం అందిస్తామని, కుక్క కాటుకు, ఎలుక కాటుకు ప్రత్యేకమైన ఆయుర్వేద వైద్యమును సూర్యోదయానికి ముందు అడవిలోకి వెళ్లి,వేర్వేరు ప్రకృతితో




కూడిన వనమూలికలను సేకరించి ఆవు పాలలో ఇట్టి ఔషధాన్ని కలిపి ఇస్తామని, ఇట్టి మందును ఎడమ చేతితో తీసుకొని తాగాలని, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అందిస్తామని, ఇట్టి ఔషధాన్ని పశువులకు సైతం వాడవచ్చునని తెలియజేశారు. దీనికి రోగులు వారం గాయం తీవ్రతను బట్టి వారం రోజులు,రెండు వారాలు పసుపు, నూనె,చింతపండు,ఉల్లిగడ్డ వంటి పదార్థములు తినకూడదని తెలియజేశారు. పూర్వీకుల నుండి కారిగాం గంగన్న, ముజీగ పాపన్న, తుల భూమన్న,తుల భోజన్న నేటి వరకు కారిగాం పాపయ్య ఇప్పటి వరకు ఉచితంగానే వైద్యం చేస్తామని, నిర్మల్, నిజామాబాద్, బోధన్, కామారెడ్డి, మహారాష్ట్ర వాసులు సైతం వందలలో రోగులు హాజరవుతారని తెలియజేశారు. గ్రామంలో ఎవరైనా మరణించినట్లయితే ఆరోజు అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఔషధము ఇవ్వలేమని,అదే విధంగా వైద్యం చేసేవారు ఆదివారం రోజున, ఏ ఊరుకు వెళ్లిన రాత్రి వరకు అంబకంటి గ్రామ శివారులోకి చేరుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు,పలు గ్రామాలకు సంబంధించిన రోగులు, కుటుంబీకులు పాల్గొన్నారు.

## క్రమ శిక్షణ పాటించి పార్టీని బలోపేతం చేయాలి

**జైపూర్ జూలై 14 సూర్య మేజర్ న్యూస్**

క్రమశిక్షణ పాటించి పార్టీని బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలకు సూచించారు.సోమవారం జైపూర్ మండలం దుబ్బపల్లి ఫంక్షన్ హాల్ లో స్థానిక మండల పరిధిలోని



కాంగ్రెస్ కార్యకర్తలతో పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఫయాజుద్దీన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ రికుల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి వివేక్ ఆదేశించిన పలు విషయాలను కార్యకర్తలకు వివరించారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాలను పాటించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గ్రామాల్లోని పేదవారికి అండగా నిలబడి పథకాల అమలులో చేయూతనివ్వాలన్నారు. ప్రతిపక్ష నేతలకు దీటైన సమాధానం ఇవ్వాలన్నారు. గ్రామాల వారిగా ఆసక్తి ఉన్న వారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేవారి జాబితా చేయబడుతున్నడని తెలిపారు. పార్టీ ఆదేశాలను పాటిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల దగ్గరికి తీసుకుపోవాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు, తాజా మాజీ ఎంపీటీసీలు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జులై 14, సూర్య మేజర్ న్యూస్:** జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశం కలెక్టర్ మాట్లాడుతూ, కేజీబీవీ విద్యాలయాల్లో నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పైకప్పుల లీకేజీలు, మరమ్మత్తులు, అదనపు మరుగుదొడ్లు, ఫ్లోరింగ్, తలుపులు, కిటికీలు తదితర అంశాలపై తహసీల్దార్లు, ఇంజినీరింగ్ అధికారులు నివేదిక అందజేయాలని సూచించారు. అవసరమైన చోట ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా పనులు చేపట్టాలని, దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు. అనంతరం వైద్యాధికారులతో సమీక్షించిన కలెక్టర్, మండలాలలోని పిహెచ్‌సీలకు అనుబంధంగా సబ్ సెంటర్ల నిర్మాణంపై ప్రణాళిక రూపొందించాలన్నారు. నిర్మాణంలో ఉన్న సబ్ సెంటర్ల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, డీఈఓ రామారావు, డీఎంహెచ్ఓ రాజేందర్, కేజీబీవీ సమన్వయకర్త సలోమి కరుణ, తహసీల్దార్లు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

